www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | ఆదివారం 23, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 185 | పేజీలు: 08 | వెల: 5/-


## మావోయిస్టు పార్టీకి
# మరో భారీ షాక్

- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి



**హైదరాబాద్,నవంబర్22 (వార్త వేదిక సూర్య):** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బులెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా

మిగతా 2లో..



## కాంగ్రెస్ తెచ్చిన రూ.2.23 లక్షల కోట్లు
# ఎక్కడికి పోయాయి?

- అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- వడ్డీలపై కాంగ్రెస్ 'కాకి లెక్కల' డొల్లతనం బట్టబయలు చేసిన అక్టోబర్ నెల కాగ్ CAG నివేదిక
- నెలకు రూ. 2300 కోట్లు కూడా లేని వడ్డీని రూ. 7 వేల కోట్లని అబద్ధాలు చెబుతున్నారు
- సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టుల కు బదులుగా 'స్కామ్'ల కోసమే అప్పులు
- ఏ ఏ పథకాలకు, ఏ ఏ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారో వెంటనే వివరాలు విడుదల చేయాలి.
- గత 7 నెలలుగా వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల వివరాలను కూడా తక్షణమే ప్రజల ముందు ఉంచాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ముఖ్యంగా గత ప్రభుత్వం చేసిన అప్పులపై పదేపదే చెబుతున్న 'కాకి లెక్కల' డొల్లతనం కాగ్ (CAG) నివేదిక ద్వారా మరోసారి పూర్తిగా బట్టబయలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాగ్ నివేదిక అక్టోబర్ నెల కోసం విడుదల

మిగతా 2లో..

## పెన్నే కదాని తృణీకరిస్తే
# గన్నై కూల్చింది

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్22(వార్త వేదిక సూర్య):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగా కాకుండా వారే

మిగతా 2లో..





## అన్నపూర్ణ స్టూడియోను
# సందర్శించిన భట్టి


- ఫిల్మ్ మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన

**హైదరాబాద్,నవంబరు 22(వార్త వేదిక సూర్య):** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి

మిగతా 2లో..

# సేవే ధర్మం.. ప్రేమే మార్గం

- విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి
- సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- సత్యసాయి సిద్ధాంతానికి అంబాసిడర్లుగా బాబా భక్తులు మారాలి : సీఎం చంద్రబాబు
- మహాసమాధి దర్శనం అనంతరం బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్రపతి, సీఎం, మంత్రి లోకేష్




**పుట్టపర్తి,నవంబర్22(వార్త వేదిక సూర్య):** సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కల్యాణం కోసం బాబా పని చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలకు ఆమె హాజర య్యారు. అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు.

మిగతా 2లో..




## రెండేండ్ల విజయోత్సవాలు
# ప్రతిబించేలా..

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు
- తెలంగాణ పారిశ్రామిక విధానంపై సమగ్ర ప్రకటన
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,నవంబర్22(వార్త వేదిక సూర్య):** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్

మిగతా 2లో..




## పోలీసుల విచారణలో
# సహకరించని రవి

- విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం
- మూడోరోజు ముగిసిన విచారణ


**హైదరాబాద్,నవంబరు 22(వార్త వేదిక సూర్య):** సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ,

మిగతా 2లో..

# కోటా రెడీ!

- స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు
- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్,నవంబరు 22(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్,




వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు

మిగతా 2లో..



# రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు


- రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ

**హైదరాబాద్,నవంబర్22(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ముర్ముకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

మిగతా 2లో..

# రెండేళ్ల నుంచే ఉగ్ర కుట్ర

- అప్పటి నుంచే పేలుడు పదార్థాల కొనుగోలు
- చాలా నగరాల్లో పేలుళ్లకు ప్లాన్ చేశాం
- విచారణలో ఉగ్రవాది ముజమ్మిల్ వాంగ్మూలం



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** దేశంలోని చాలా నగరాల్లో ఏకకాలంలో బాంబు దాడులు చేసేందుకు రెండేళ్ల నుంచే ప్రణాళిక రచించినట్లు ఫరీదాబాద్ ఉగ్ర ముఠాలోని కీలక నిందితుడైన డాక్టర్ ముజమ్మిల్ తెలిపాడు. బాంబుల తయారీ కోసం రెండేళ్ల నుంచి వివిధ ప్రదేశాల నుంచి అమ్మోనియం వంటి ఎరువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ విచారణలో వాంగ్మూలం ఇచ్చాడు. ఈ ముఠాలోని సభ్యులతో పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్లని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచిందని.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సీఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకులో కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం



ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులు ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రపతి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రమే గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తారు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

## పోలీసుల విచారణలో సహకరించని రవి

(మొదటి పేజీ తరువాయి)

సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లాలని రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు పోలీసులు.

## రెండేండ్ల విజయోత్సవాలు ప్రతిబించేలా..

(మొదటి పేజీ తరువాయి)

రంజన్,సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

## రెండేళ్ల నుంచే ఉగ్ర కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వ్యక్తులు ఎవరెవరు సంప్రదింపులు జరిపారన్నది కూడా బయటపెట్టినట్లు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. హరియాణాలోని గురుగ్రామ్, నూహ్‌లో ముజమ్మిల్ రూ.3 లక్షలతో 26 క్వింటాళ్ల ఎన్‌పీకే (నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం) ఎరువులను కొనుగోలు చేయగా, వాటితో బాంబుల తయారీ కోసం ప్రాసెస్ చేసే బాధ్యతను ఉమర్ నబీ(ఎర్రకోట ఆత్మాహుతి బాంబర్)కి అప్పగించినట్లు వెల్లడించాడు. ప్రాసెస్ చేసిన పేలుడు పదార్థాలను నిల్వచేసేందుకు ముజమ్మిల్ ఒక డీప్ ఫ్రీజర్‌ను కొనుగోలు చేశాడు. పదార్థాలను కలిపేందుకు ఒక ఎలక్ట్రిక్ గ్రైండర్‌ను, ఫర్నేసను కొనుగోలుచేసి అల్ ఫలాహ్ వర్సిటీ పక్కనే ఉన్న ఒక కాలనీలో తనకు తెలిసిన క్యాబ్ డ్రైవర్ ఇంట్లో దాచాడు. బాంబుల తయారీ కోసం ఐదుగురు ఉగ్ర డాక్టర్లు స్వయంగా డబ్బు సమకూర్చినట్లు ముజమ్మిల్ వెల్లడించాడు. ఉమర్ రూ.2 లక్షలు, ముజమ్మిల్ రూ.5 లక్షలు, అదీల్ రూ.8 లక్షలు, ముజఫర్ రూ.6 లక్షలు, షాహీన్ సయీద్ రూ.5 లక్షలు తమ వాటాగా ఇచ్చినట్లు తెలిపాడు. ఈ డబ్బులో నుంచే రూ.6.5 లక్షలతో ముజమ్మిల్ ఒక ఏకే-47 తుపాకీని కొనుగోలు చేశాడు. పాకిస్థాన్ నుంచి తమతో ఎవరెవరు మాట్లాడింది కూడా ముజమ్మిల్ వెల్లడించాడు.

తనతో మన్సూర్ అనే వ్యక్తి, ఉమర్‌తో హాషీమ్ సంప్రదింపులు జరిపేవాడని, వీరిద్దరు ఇబ్రహీం అనే మరో వ్యక్తి కింద పనిచేసేవారని తెలిపాడు. ఇదిలా ఉండగా, హైదరాబాదీ వైద్యుడు మొహియుద్దీన్‌కు అఫ్గనిస్థాన్‌లోని ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలు ఉన్న అబు ఖదీజా అనే వ్యక్తి నుంచి టెలిగ్రామ్ ద్వారా సూచనలు అందేవని, ఆ సూచనల మేరకే తన నివాసంలో రిసిన్ అనే విషం తయారుచేశాడని విచారణలో తేలింది.

## ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

### హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**ఇంఫాల్,నవంబర్22(వార్త వేదిక సూర్య):** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు.

## కాంగ్రెస్ తెచ్చిన రూ.2.23 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయి?

(మొదటి పేజీ తరువాయి)

చేసిన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు అప్పులు వాటికి కడుతున్న వడ్డీలను తన నివేదికలో చాలా స్పష్టంగా పేర్కొన్నదని కేటీఆర్ తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పదేపదే అప్పుల కాకి లెక్కలు అన్ని మరోసారి తేలిపోయా యని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఆదాయం, కొత్త అప్పులు సరిపోతున్నాయంటూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని కాగ్ తాజా లెక్కలు పూర్తిగా కొట్టిపారేశాయని ఆయన ధ్వజమెత్తారు.

ప్రతి నెలా రూ. 6,000 నుంచి రూ. 7,000 కోట్లు వడ్డీల కోసమే చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. కానీ కాగ్ ఇచ్చిన తాజా నివేదిక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధాల పైన మరోసారి చెంప దెబ్బ లాంటి వాస్తవాలను బయటపెట్టింది అని కేటీఆర్ విమర్శించారు. కాగ్ లెక్కల ఏప్రిల్ 2025 నుండి అక్టోబర్ 2025 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన మొత్తం వడ్డీ కేవలం రూ. 16,529.88 కోట్లు. అంటే నెలకు సగటున కేవలం రూ. 2,361.41 కోట్లు మాత్రమే అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం పదేపదే 6000 నుంచి 7000 కోట్లు ప్రతినెల వడ్డీలు కడుతున్నామంటూ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న దానిలో సగం కూడా వడ్డీలకు వెళ్లడం లేదు. వడ్డీల పేరుతో అబద్ధాలు చెప్పి, పాలన చేతకానితనాన్ని, తాము చేస్తున్న తప్పులను అవినీతిని అప్పుల మాటున దాచిపెడుతుందని కేటీఆర్ మండిపడ్డారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అప్పుల మధ్య ఉన్న తేడాను కేటీఆర్ వివరంగా స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రతి పైసా ద్వారా ఆస్తులను సృష్టిస్తే ఈ ప్రభుత్వం మాత్రం అప్పుల సునామిని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తుందని మండిపడ్డారు. పార్లమెంటు లెక్కల ప్రకారం పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం 2.80 లక్షల కోట్ల అప్పులు తీసుకువస్తే, 23 నెలల కాలంలోనే దాదాపు రెండు లక్షల 30 వేల కోట్ల అప్పులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని కేటీఆర్ అన్నారు. ఆనాడు మిషన్ భగీరథ కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి మిషన్ కాకతీయ వేలకోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం వంటి అనేక ఉత్పాదక ఆస్తులను సృష్టించిందని, కానీ ఈ ప్రభుత్వం ఎలాంటి కొత్త పథకం లేకుండానే, ఒక్క ప్రాజెక్టు ప్రారంభం కూడా చేయకుండానే, కనీసం మౌలిక వసతుల కోసం ఒక్క ఇటుక పేర్చకుండానే రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి ఏం చేసిందని కేటీఆర్ ప్రశ్నించారు. అక్టోబర్ నెల కోసం విడుదల చేసిన కాగ్ నివేదికతో వడ్డీల వాదనలో డొల్లతనం బయటపడటంతో, ఇంత భారీ మొత్తంలో చేస్తున్న అప్పులన్ని ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రజలుకు తెలియజేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వడ్డీల పేరుతో పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వాస్తవానికి ఈ అప్పులన్నింటినీ తమ అనుచరులు, మధ్యవర్తులు మరియు ఢిల్లీకి మూటలను పంపడానికే ఉపయోగిస్తున్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని 'స్కామ్‌గ్రెస్ ఏటీఎం'గా మార్చారు. ఇన్ని రోజులు వడ్డీల కోసమే అప్పులు చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్ళు చెప్పు కొచ్చినా, కాగ్ నివేదికతో మరోసారి వాదనలోని డొల్లతనం బట్టబయలైనందున, ఈ అప్పులన్నీ దేని కోసం చేశారో వెంటనే ప్రజలకు వివరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ కొన్ని ముఖ్యమైన డిమాండ్లు చేశారు. వడ్డీల లెక్కలపై పదేపదే అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. గత 23 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి తెచ్చిన రూ. 2.23 లక్షల కోట్ల అప్పులు ఏ ఏ పథకాలకు, ఏ ఏ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారో వెంటనే వివరాలు విడుదల చేయాలి.

అదే విధంగా, గత 7 నెలలుగా వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల వివరాలను కూడా తక్షణమే ప్రజల ముందు ఉంచాలన్నారు. వీటితోపాటు ఈ అంశంలో ప్రజలను ముఖ్యంగా శాసనసభను తప్పుదోవ పట్టించినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ మరోసారి డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా అప్పుల పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయకుండా తప్పించుకుంటే కుదరదని, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అప్పుల కాకి లెక్కలు ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత జేబులు నింపుకోవడం పక్కన పెట్టి తీసుకు వస్తున్న అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర భవిష్యత్తు కోసం మౌలిక వసతుల నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కోటా రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

## సేవే ధర్మం.. ప్రేమే మార్గం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడారు. 'సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహాద్భాగ్యం. మానవ సేవే మాధవ సేవ అని బాబా భావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్య సాయి బాబా అగ్రభాగాన ఉన్నారు. చాలామంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు.

1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాలి' అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

లవ్ ఆల్... సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్య సాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. 'ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు.

ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబా సిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు...ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్ లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.

మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప



వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు.

అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విభేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి



వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.






## పవనగిరి కాలనీ ఫేస్-3లో నూతన సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవం

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, నవంబర్ 22(వార్త వేదిక సూర్య):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్-3 లో నూతన సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి నేత, కె.కె.ఎల్.గౌడ్, ఆనంద్ యాదవ్, అనిల్ కుమార్, చంద్రారెడ్డి, కుమార్, బాలరాజు గౌడ్, సురేష్ మరియు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన యాకయ్య

**హైదరాబాద్, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** రానున్న స్థానిక ఎన్నికలలో వికలాంగులకు 30% రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలలో రాణించాలని వికలాంగుల హక్కుల వేదిక జిల్లా మాజీ నాయకులు, పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు ఆయన హైదరాబాద్ లోని మంత్రుల కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.



ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులపై సమాజం చిన్నచూపు చూస్తుందని తాము కూడా రాజకీయాల్లో ఆసక్తి ఉందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం 30% రిజర్వేషన్లను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు యాకయ్య తెలిపారు.

## కాటేదాన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలంటూ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాటేదాన్ స్వప్న థియేటర్ చౌరస్తాలో భారీ ఆందోళన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్ మాట్లాడుతూ...కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలులోకి తెచ్చిందని తీవ్రంగా విమర్శించారు. సుదీర్ఘకాలం కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న హక్కులు మాయం అవుతున్నాయన్నారు.గత ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని కేంద్రం చేసిన ప్రయత్నాలు, కార్మిక వర్గం ఆగ్రహంతో వాయిదాపడ్డాయని ఆయన గుర్తుచేశారు. బీహార్‌లో ఎన్డీఏ విజయం అనంతరం కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాల అమలుకు మరింత వేగం పెట్టిందని, దాని భాగంగానే వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020) అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్, కోశాధికారి జి. కవిత, జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్, ఎస్. రామ్మోహన్, వీరయ్య, పెంటయ్య, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, స్వప్న, ఆలేటి ఎల్లయ్య తదితర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భజరంగ్ సన్మానించిన బీసీ సంఘం నాయకులు

**నల్లగొండ,నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** సౌత్ ఇండియన్ మీడియా అవార్డ్స్ కు ఎంపికైన సాక్షి సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కంది భ జరంగ్ ప్రసాద్ ను లయన్స్ క్లబ్ లో జరిగిన బిసి సంఘం సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు 80 అవార్డులు స్వీకరించడం అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ మునస ప్రసన్న కుమార్,



టౌన్ చేసి చైర్మన్ పుట్ట వెంకన్న, ఊరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బకతట్ల వెంకన్న, తిరుపతయ్య, చిలక రాజు సతీష్ కుమార్ వడ్డబోయిన రామకృష్ణ ఇతరులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలి

**మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జంగం గణేష్**



**ఎల్ బి నగర్, నవంబర్ 22(వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని మాలల హక్కుల పరిరక్షణ కోసం నవంబర్ 23న సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారి నాయకత్వంలో జరుగుతున్నటువంటి మాలల రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జంగం గణేష్ అన్నారు.

శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆర్టికల్ 341 సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన సమా చారం లేకుండా కులాల వారీగా ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునర్ సమీక్షించి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 99 ను సవరించి మాలలతో పాటు ఉపకులాల్లో ఉన్న 25 కులాలకు న్యాయం చేయాలని పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్స్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను ప్రభుత్వం తక్షణమే కేటాయించాలి. అదేవిధంగా చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. అని 2008లో జస్టిస్ ఉష్ మేహర కమిషన్ తన నివేదికలో మాదిగలు తమ జనాభాకు మించి విద్య ఉద్యోగ రాజకీయ పదవులు పొందాలని తెలియజేస్తే ఇప్పుడు ప్రభుత్వం కులాల వారిగా వర్గీకరించి అభివృద్ధి చేసి మాదిగలకు 9% గ్రూప్ 2లో ఉంచి రిజర్వేషన్ను దోచిపెట్టి మాలలను అన్ని రంగాలలో అణచివేసే ప్రయత్నం చేసిందని వర్గీకరణను వ్యతిరేకిద్దాం మేకలై బలి కావద్దు, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం సింహాలై గర్జిందాం అనే నినాదంతో రాష్ట్రంలో ని 40 లక్షల మాలలు తరలిరావాలని రణభేరి మహాసభను విజయ వంతం చేయాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# హౌసింగ్ బోర్డు-లక్ష్మీగూడాలో అభివృద్ధి పనులపై కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

**నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు, లక్ష్మీగూడా ప్రాంతం మరియు మల్లన్న దేవాలయం పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. హౌసింగ్ బోర్డు – లక్ష్మీగూడాలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అలాగే టీఎన్ జీఓ ఎస్ కాలనీ 60 ఫీట్ రోడ్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనుల పురోగతిని ఆయన జి హెచ్ఎం సి అధికారులతో, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలోనూ నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదని, నిర్దిష్ట గడువులో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులను ఆదేశించాం. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన మా ప్రాధాన్యత" అని అన్నారు.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు కార్పొరేటర్‌కు సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. బస్తీ వాసులు ఎలాంటి సమస్యలైనా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే అధికారులతో చర్చించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి మల్లన్న దేవాలయాన్ని సందర్శించిన కార్పొరేటర్ అక్కడి దేవాలయ కమిటీ సభ్యులతో మాట్లాడి, వారు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, అడికే మారయ్య, ప్రవీణ్ కుమార్, అడికే మల్లేష్, బుచ్చి రెడ్డి, టి. చిన్న, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, అశోక్, రాజ్‌కుమార్, కృష్ణ, అడికే శివ, కిట్టు, ప్రభాకర్, పద్మనందు, ఏ. శివ, భార్గవ్, పంతులు, శ్రీనివాస్, సందీప్, అనిల్‌తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# రెండవ సారి కల్లు గీత కార్మికసంఘం లింగాల ఘనపురం మండల అధ్యక్షునిగా బస్వగాని మహేందర్ గౌడ్

**నవంబర్ 28 న చలో సూర్యపేట"గీతన్నల రణభేరి"బహిరంగ సభను జయప్రదం చేయండి...**

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బూడిది గోపి**

**లింగాల ఘనపురం, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** ఈరోజు లింగాల గణపురం లోని దీప్తి ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం లింగాల గణపురం మండల మూడవ మహాసభ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ అధ్యక్షతన జరిగింది.దీనికి జిల్లా అధ్యక్షులు బూడిది గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కల్లుగీత కార్పొరేషన్కు నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకుంటామని అలాగే పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్గ్రేషియోలు విడుదల చేస్తామని కల్లుగీత వృత్తిని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీని జోడించి ఆధునీకరణ చేస్తామని నీరా ప్రాజెక్టు ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు మహిళలకు ఉపాధి కల్పించి తాటి ఉత్పత్తులు ప్రోత్సహిస్తామని అలాగే కల్లుగీత వృత్తికి ఆటంకంగా ఉన్న బెల్టు బ్రాందీ షాపులను రాష్ట్రంలో లేకుండా చేసి గీత కార్మికుల ఉపాధిని కాపాడుతామని హామీ ఇచ్చి ఆచరణలో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కావాలి అంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు.గీత కార్మికుల పోరాటం ఆందోళన చూసి ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం రెండు రోజుల క్రితం నిర్వహించిందని సమావేశాలకే పరిమితం కాకుండా కల్లుగీత కార్మిక సంఘం



లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారం కోసం పూనుకోవాలని డిమాండ్ చేశారు..ఇంకా ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ బండపల్లి శంకరయ్య జిల్లా కమిటీ సభ్యులు బైరగోని



వెంకటయ్య ప్రసంగించారు.

అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.మండల గౌరవ అధ్యక్షులుగా బెజ్జం ఆంజనేయులు గౌరవ సలహాదారులుగా బోయిని రమేష్ మండల అధ్యక్షులుగా బస్వగాని మహేందర్ కార్యదర్శి మల్కాపురం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ధూపటి రాములు బుసిగంపల సమ్మయ్య సహకార దర్శి వడ్లకొండ వెంకటేష్ తీగల రాజు కోశాధికారి దూసరి సత్యనారాయణ సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్ ధూపట్టి రాజు కమిటీ సభ్యులు దొమ్మటరాజు పైడిపల్లి రమేష్ బండి రామనరసయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ఐలయ్య పుట్ట నరసింహులు గైని రాజు గొల్లపల్లి ఎల్ల గౌడ్ అంబాల యాదగిరి మొగులగొని శ్రీను ఆనందం యమ గాని సతీష్ ధూపట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేయాలని డిమాండ్

**- సురెడ్డి వినయ్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** అరంఘర్ నుంచి ఎల్.బీ.నగర్ వరకు వెళ్లే ప్రధాన రహదారిపై గత 13 రోజులుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరంఘర్ రైల్వే బ్రిడ్జ్ కింద జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులు అనుకున్నదానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో ట్రాఫిక్ సమస్యలు మరింతగా పెరిగాయి.



అధికారులు నవంబర్ 09న పనులు ప్రారంభించినప్పుడు 13 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించినప్పటికీ, పురోగతి మాత్రం ఆశించినంత వేగంగా సాగడం లేదు. రోడ్ విస్తీర్ణం 100 అడుగులకు కూడా తగ్గిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు డైవర్షన్లు, ప్రత్యామ్నాయ మార్గాలు సూచించినా, సమస్యలు తగ్గకపోవడంతో ప్రయాణికులలో అసహనం పెరుగుతోంది. ఈ మార్గంలో ప్రయాణిం చాలనుకునే వారు ముందుగానే ప్రత్యామ్నాయ రూట్లను పరిశీలించాలని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి సూచించారు.





# మహిళా హక్కుల్ని కాలరాస్తున్న మనువాదాన్ని తిప్పి కొట్టాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

**రామన్నపేట, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** మహిళలపై పెరుగుతున్న వేధింపులు,అత్యాచారాలు హింస సమాజాన్ని ప్రతిఘటిస్తూ మహిళలు ముందుకు పోవాలని మహిళా హక్కులని కాలరాస్తున్న మనువాద మతోన్మాద సిద్ధాంతాన్ని తిప్పి కొట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జనవరి మాసంలో హైదరాబాదులో జరగబోయే ఐద్వా అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలనె పిలుపులో భాగంగా రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో 'మహిళలపై మనువాద మతోన్మాద ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తరతరాలుగా మహిళలపై వివక్షత కొనసాగుతుందని ఆర్ఎస్ఎస్-బిజెపి మనువాద సిద్ధాంతం దానికి ఆద్యం పోస్తూ పెంచి పోషిస్తుందని విమర్శించారు. బిజెపి అధికారం చేపట్టాక బేటి బచావో-బేటి పడావో అంటూ కేవలం అర్భాటాలకి మాత్రమే పరిమితం అయింది తప్ప ఆచరణలో శూన్యం అన్నారు. ప్రతినిత్యం మహిళలు ఉద్యోగ, పని ప్రదేశాల్లో వేధింపులకు గురవుతున్న చట్టాలు తప్పు చేసిన వారికి చుట్టాలుగా మారుతున్నాయి అన్నారు. బిల్కిస్ బాను అత్యాచారం కేసులో ప్రధాన నిందితులను హారతులు పట్టి జైలు నుండి తీసుకొచ్చిన సాంప్రదాయం బిజెపిది అని వారు ఈ దేశాన్ని ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. భారతమాత పేరు చెబుతూ దేశంలో అనేకమంది మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్నా చోద్యం చూస్తూ ఆద్యం పోస్తున్న బిజెపికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్లోని కతువ లో 8 ఏళ్ల అసిఫా పై జరిగిన ఉదంతం, మణిపూర్లో రావణకాష్టంలా జరుగుతున్న మహిళలపై దాడులు దురాగతగాలు ఇలాంటి సంఘటనల్లో నిర్లజ్జగా నిందితులను విడుదల చేయాలని వారికి కొమ్ముగాయడం, మహిళా రెజ్లర్ల పోరాటాన్ని చెవిన పెట్టకపోవడం నిందితులకే కేంద్ర ప్రభుత్వం అండగా నిలవడం సభ్య సమాజాన్ని నివ్వెరపరచిందన్నారు. మనువాదం మహిళలకు స్వేచ్ఛ ఉండకూడదని బానిసలుగా బతకాలని శాసిస్తోందని తెలిపారు. అందాల పోటీల పేరుతో మహిళను మార్కెట్ సరుకుగా దిగజారిస్తున్నారని భారతీయ సమాజంలో స్త్రీలు బాలికలపై హింస అత్యాచారాలు ఆగాలంటే కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు రావాలి యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, మండల అధ్యక్షురాలు ఎర్ర సుమలత, మండల నాయకులు తాటిపాముల సంతోష, కొమ్ము అంజమ్మ, పాల్వంచ లక్ష్మి, నాగటి మనోహర, జోగుల ధనలక్ష్మి, కందుల లలిత,ఇర్వి జ్యోతి, గంటెపాకా అశ్విని, పొట్లచెరువు రాధ, పిట్టల పద్మ, బొడ్డుపల్లి సంధ్య, కావేరి, ఎల్లమ్మ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**రామన్నపేట, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నాడు రామన్నపేట మండలంలోని తుమ్మల గూడెం పిఎసిఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఎసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మందడి సాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించారు. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు మరియు పిఏ సిఎస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు మరియు స్థానిక రైతులు పై బిఆర్ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేయించి ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్,పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం,పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కోట బురుజుల స్థలాల్లో

# అక్రమ తవ్వకాలు ఆపాలని అఖిలపక్ష ప్రజా సంఘాల వినతి

**కోరుట్ల, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):**
కోరుట్ల కోట బురుజులు వాటి పరిసర ప్రాంతాల స్థలాల్లో అక్రమ రిజిస్ట్రేషన్ లు వెంటనే అపాలని అక్రమ మట్టి కుప్పలు, తవ్వకాలు, ఆధారాల మార్పు, భూఆక్రమణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులతో కూడిన ప్రతినిధి బృందం ఈ రోజు కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

ఈసందర్భంగా కోట బురుజుల అడుగుభాగంలోని 3 ఎకరాలు 21 గుంటల ప్రభుత్వ భూమిపై కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా తవ్వకాలు జరపడం. ఆధారాలను మార్చడం. భూభాగాన్ని ఆక్రమించుకునే ప్రయత్నాలు చేయడం చారిత్రక వారసత్వంపై పెద్ద ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతం ప్రభుత్వ రక్షణలో ఉండాల్సిన సమయంలో ఇలాంటి అక్రమ చర్యలు జరిగటం తీవ్ర విచారకరమని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ

కోట బురుజుల పరిసరాల్లో ఎంతటి వారికైనా పర్మిషన్ లేవని ఎవరైనా కాంట్రాక్టర్లు ఎలాంటి పనులు చేయరాదని అక్కడ జరుగుతున్న అక్రమాలను తక్షణమే నిలిపివేయాలని ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డి స్పందిస్తూ కోట బురుజుల పరిసర ప్రాంతాల్లో ఎవరికి కూడా ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని అక్కడ జరిగే ఏ తవ్వకాలు. ఏ నిర్మాణం. ఏ ఆక్రమణ ప్రయత్నం అయినా చట్టపరంగా వెంటనే ఆపాలని లేదంటే చర్యలు తప్పవని కోరుట్ల ప్రజలకు న్యాయం జరిగేలా కఠినంగా చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.

కోట బురుజుల పరిరక్షణ కోసం అఖిలపక్షాలు. ప్రజా సంఘాలు నిరంతర పోరాటం చేస్తామని నాయకులు ప్రకటించారు.



ఈ కార్క్రమంలో చెన్న విశ్వనాథం సీపీఐ జిల్లా కార్యదర్శి. పేట భాస్కర్ ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు. మహమ్మద్ ముజాహిద్ సమాజ్వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి. యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు తెలుగుదేశం పార్టీ అడ్హాక్ మెంబర్, పోతని సత్యం. బిఆర్ఎస్ సీనియర్ నాయకులుఎం.డి. అన్వర్, భూపెల్లి నగేష్. రాస భూమయ్య సుతారి రాములు మొహమ్మద్ అలీమ్. రాసకొండ పెద్ద దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని నిరాకరించిన మిల్లు యాజమాన్యం..

## ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మందడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను గ్రామంలో కాంటా వేసి మిల్లుకు పంపించిన తర్వాత, మిల్ యాజమాన్యం వడ్లు దించుకోవడానికి నిరాకరించిన విషయంపై శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్నా వడ్లు ఎందుకు దించుకోవడం లేదని ప్రశ్నించగా పైనుండి ఒత్తిడి ఉంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పంట దించుకోవద్దని చెప్పారు అనే సమాధానం మిల్ నిర్వాహకులు ఇవ్వడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ కాల్ ద్వారా సంప్రదించగా వారి స్పందించకపోవడంతో, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్తో ఫోన్ ద్వారా మాట్లాడి దీనిపై వివరణ కోరారు.



రైతు పండించిన పంటకు హక్కుగా లభించాల్సిన పంట కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, గొరిగి నరసింహ, జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,ఎస్.కె చాంద్, మందడి సాగర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్, కార్యదర్శి రవ నరసింహ, నాయకులు మంటి లింగస్వామి, రాస వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీధర్, గర్దాస్ కరుణాకర్ ,సింగన బోయిన సత్యనారాయణ, బొడ్డుపల్లి రాజు ,నల్ల సైదులు, పడాల వెంకటేశం ,నల్ల చంద్రయ్య, మంటి బిక్షమయ్య, గర్దాసు శ్రీకాంత్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.







# యూనిటీ మార్చ్ జిల్లా స్థాయి పాదయాత్ర

**కోరుట్ల, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా కోరుట్లలో నిర్వహించిన యూనిటీ మార్చ్ జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూదేశ ఐక్యత, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి ఆలోచనల ప్రాముఖ్యత, యువత దేశ నిర్మాణంలో తీసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సమాజ సేవ, దేశభక్తి వంటి విలువలను జీవితంలో అలవరచుకోవాలని సూచించారు. లిటిల్ జీనియస్ స్కూల్ ఎన్సిసి విద్యార్థులు



పాల్గొనడం కరస్పాండెంట్ బండి మహదేవ్ విద్యార్థులు ర్యాలీలో ఏ విధంగా పాల్గొనాలి సర్దార్ వల్లభాయ్ పటేల్ యువత దేశ నిర్మాణంలో బాధ్యత వహించినట్లు యువత కూడా నిర్వహించాలని విద్యతోపాటు క్రమశిక్షణతో సమాజసేవ కలిగి ఉండాలని పేర్కొన్నారు హై స్కూల్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ ప్రైమరీ ప్రిన్సిపల్ కొత్త రాజు మరియువినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపల్ కటకం రాణి చీఫ్ అడ్వైజర్ కటకం శంకర్ఈ పాదయాత్ర గౌట్ జూనియర్ కాలేజ్ నుంచి మొదలుకొని కార్గిల్ చౌరస్తా నుండి మినీ స్టేడియం గ్రౌండ్ కోరుట్ల విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి, యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువత చైతన్యం దేశ అభివృద్ధికి శక్తి అని పేర్కొన్నారు.. అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ ,ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు..

# చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదల పట్ల హర్షం...

### తెలంగాణ పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):**
చేనేత వృత్తిని నమ్ముకొని జీవనం. సాగిస్తున్న చేనేత కార్మికులకు రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు. శనివారంనాడు మోత్కూరు పద్మశాలి కాలనీలో జరిగిన మండల చేనేత కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చేనేత కార్మికులకు పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న డూప్లికేట్ ప్రింటింగ్ వస్త్రాలను అరికట్టాలని, జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి నేతన్న భరోసా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వంగరి రాములు, వంగరి యాదగిరి, పోచం రాజు, దోర్నాల మత్స్యగిరి, వంగరి ధనమ్మ, పోచం లక్ష్మి,,రేగోటి రమాదేవి, గుర్రం అంబదాస్, తాటి లక్ష్మణ్, కందుల వెంకన్న తవిటి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి నిబంధనలను తొలగించి రైతులు ఆదుకోవాలి

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** పత్తి కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు రైతులకు మేలు చేయకుండానే భారం మోపుతున్నాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ. కాపాస్ యాప్. ఆన్లైన్ బుకింగ్ విధానం రైతులను భారీగా ఇబ్బందిపెడుతోందని,ఎకరానికి 7 క్వింటాల కొనుగోలు పరిమితి చేయడంతో రైతులు దిక్కుతోచని ఉన్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. పత్తిని నమ్ముకుని రైతులు 10 నుంచి 15 క్వింటాల వరకు పత్తి పండించగల సామర్థ్యం ఉన్నప్పటికీ, నిబంధనల పేరుతో వారి శ్రమించదగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. గత ప్రభుత్వంలా కనీసం ఎకరానికి 12 క్వింటాల వరకు కొనుగోలు పరిమితిని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులను అణగదొక్కే విధానాలు కాకుండా, వారి ఆదాయాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు.






# మహిళ సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు

### ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ"లో ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, వాటి ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారంనాడు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఇందిరామహిళ శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సామేల్ పాల్గొని మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో బతుకమ్మ చీరలు పేరుతో మహిళలకు నాసిరకం, నాణ్యత , లేకుండా చీరలు అందించడంతో చాలా మంది మహిళలు వాటిని వాడలేక వారి ఇండ్లలో ఓ మూలన పడేశారని అన్నారు. నాటి ధనిక రాష్ట్రంలో అప్పటి బతుకమ్మ చీరలు కేవలం దిష్టి బొమ్మలకే ఉపయోగపడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా నాణ్యత, ఆకర్షణీయమైన రంగులతో చీరలను అందిస్తోందని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు మాట్లాడుతూ ఈసారి ప్రభుత్వం ఇచ్చిన చీరలు చాలా బాగున్నాయని,రంగు,రంగులతో నాణ్యత,బాగున్నాయని పేర్కొన్నారు. ఈ చీరలను పండుగలకు, ప్రత్యేక సందర్భాలకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి,, ఎంపీడీవో బాలాజీ, పిఎసిఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వంగాల సత్యనారాయణ, రాచకొండ బాలరాజు గౌడ్ స్థానిక నాయకులు రాములు, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కోమటి మత్స్యగిరి డిమాండ్

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** కార్పొరేట్ విద్య పేరుతో అడ్మిషన్లు చేయించుకొని కనీసం ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేకుండా 2 నెలలకు పైగా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నా మోత్కూరు లోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కోమటి మత్స్య గిరి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం



నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేల రూపాయలు ఫీజులు, పుస్తకాలకు ముక్కు పిండి వసూలు చేస్తున్న ఈపాఠశాల భోదనకు ఏర్పాటు చేసుకోలేక పోవడం సిగ్గు చేటన్నారు. గత 2 నెలలకు పైగా ఇంగ్లీష్ భాషకు దూరం చేసిన శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎమ్, కో ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ ,చైర్మన్ ల పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్న ఈ పాఠశాల వ్యవహార శైలిపై ఈనెల 24న ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు మత్స్య గిరి తెలిపారు.

# జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ

**కోరుట్ల, నవంబర్ 22 (వార్తా వేదిక సూర్య):** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు.




# కాంగ్రెస్ పార్టీ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖరాచారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సామేల్.

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖరాచారి శనివారం పుట్టినరోజు సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ శేఖరాచారి"నీ ఆశీర్వదించి కేక్ కటింగ్ చేయించడంతో పాటు కేక్"ను తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించే నాయకులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. శేఖరాచారి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి పేలపూడి సత్యనారాయణ , పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, ,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, స్థానిక నాయకులు బుర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవిలయ్య.

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ముందుకు తీసుకుపోవడమే నేటి మన కర్తవ్యమని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య అన్నారు. శనివారం నాడు మోత్కూరులో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి ఎర్రవెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశానికి.ముఖ్య అతిధిగా అవిలయ్య పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు ఎస్సీ ,ఎస్టీ, బీసీలు రానున్న రోజుల్లో రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం మోత్కూరు మండల ఆడహక్ కమిటీ ఎన్నుకున్నారు, మండల కన్వీనర్ గా మెంట నగేష్, కోబి కన్వీనర్ లు గా కురిమేటి సైదులు, రాంపాక నాగయ్య,, ఎర్రవెల్లి మహేష్,, ముఖ్య సలహాదారులుగా, మెంట యాదగిరి,, పల్లె బిక్షం లను జిల్లా కోఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి పాలమాకుల జితేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం



హరిప్రసాద్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అవిలయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు కూరెళ్ల శ్రీరాముల, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు తిరుమలేష్, గడ్డం లక్ష్మయ్య, వై. మహేష్, మందుల అవిలయ్య, కె. రాములు, బాలెంల రాములు, మెంట రాజు, జి. వినోద్, ఎం.యాదగిరి,, దాసరి యాదగిరి, జి. మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సీ హాస్టల్ అభివృద్ధికి నిరంతరం కృషి

### - ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు

శనివారం సాయంత్రం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజనం, వంట సామగ్రి, సరుకుల నిల్వలు, వంటశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే ముఖాముఖిగా మాట్లాడారు., విద్యార్థుల రెగ్యులర్ హాజరుపై సమీక్ష నిర్వహించారు. 12 మంది విద్యార్థులు తరచూ హాజరు కాకపోవడంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖాధికారితో మాట్లాడుతూ హాజరు లేకపోవడానికి గల కారణాలు తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు నాలుగు నెలలుగా కాస్మోటిక్ బిల్లులు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థులు తీసుకు రాగానే, ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని తెలిపారు.మోత్కూరు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని




దత్తత తీసుకుని అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. హాస్టల్‌లో అవసరమైన సదుపాయాల విస్తరణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ,తాను కూడా ఇదే హాస్టల్‌లో విద్యనభ్యసించానని అన్నారు


ఈ హాస్టల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని అనేకమంది ఈ హాస్టల్ ఉండి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు.ఈ హాస్టల్ విద్యార్థులు మరింత మెరుగైన విద్యతో ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, స్థానిక నాయకులు బయ్యని రాజు, వేణు హాస్టల్ వార్డెన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల రణభేరి కరపత్రం ఆవిష్కరించిన గాజుల ఆంజనేయులు

**రామన్నపేట, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీతన్నల రణభేరి సూర్యాపేట పట్టణంలో ఈనెల 28, 29, 30 తేదీలలో కలిగిస కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీత నెల రణభేరి కరపత్రాన్ని శనివారం రామన్న పేట మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు హాజరై ఆవిష్కరించి, మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసే వారందరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నాలుగువేల పెన్షన్ ఇవ్వాలని అలాగే ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు పరిశ్రమలు నెలకొల్పి తగిన నిధులు కేటాయించాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులరందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి భావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల నాయకులు బాలగోని నరసింహ, భావండ్లపల్లి సత్యం, ఎర్ర శేకర్, బోయపల్లి శంకర్, బైరు రమేష్, కొత్త మల్లేష్, సుర్వి ఎల్లయ్య, గోపగోని ధర్మరాజు, ఎర్ర సత్తయ్య, బోయపల్లి వెంకటయ్య, బోయపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు

**కోరుట్ల, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** భారత దేశ మొదటి హోంమంత్రి 500పై చిలుక సంస్థానాల ను ఏకం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న యూనీటి మార్చ్ ఎక్ భారత్ అత్మనిర్బర్ భారత్ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు డా,చిట్నేని రఘు కార్యక్రమ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ జిల్లా కార్యవర్గ సభ్యులు

సుదవేని మహేశ్ గుగ్గిళ్ళ తుకారాం దొనికెల నవీన్ మాజీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్ పెండం గణేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్ మ్యాకాల గణేష్ కిసాన్ మోర్చా అధ్యక్షుల ఎల్లల నారాయణ రెడ్డి సీనియర్ నాయకులు ఇందూరు సత్యం ఇందూరి తిరుమల వాసు పోతుగంటి శ్రీను చిరుమల్ల ధనుంజయ రాచమడుగు శ్రీనివాస్ రావు చెట్ప్ ల్లి ఓం ప్రకాష్ జక్కుల ప్రవీణ్ వళ్ళోజి నగేష్ ఉప్పులూటీ రాఘవులు రాధారపు సత్యనారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు గోనెల రాజశేఖర్ మరిపెల్లి నవీన్ గుండేటి సాయి ధమ్మా సంతోష్ ఎడమనపెల్లి సాయి ఆడేపు ప్రణయ్ తదితర బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** యాక్సెస్ జస్టిస్ వారి సౌజన్యంతో స్కోప్ స్వచ్ఛంద సంస్థ, విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (వి.సి.పి.సి) ఆధ్వర్యంలో శనివారం నాడు మండలంలోని దాచారం ప్రాథమికోన్నత పాఠశాల లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఏఎస్ఐ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు , 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహాలు చేయడం బాల్య వివాహాల నిర్మూలన చట్టం క్రింద చెప్తారీత్యా నేరమని అన్నారు. బాల్యం పిల్లల హక్కు అని ఆడపిల్లలను చదివిద్దాం ఎదగనిద్దాం అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు మండలంలోని ఎక్కడ జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే 1098 , 100 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాల నిర్మూలనకు, డ్రాప్ అవుట్ , చైల్డ్ లేబర్ , వివిధ అంశాలపై సామాజిక బాధ్యతగా విలేజ్ చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ లు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు . ఈ సమావేశానికి అంగన్ వాడీ టీచర్ నర్మద అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విలేజ్ చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు, యువకులతో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య , గ్రామ యువకులు సూరారం అశోక్, భీమనబోయిన శ్రీనివాస్, వి. బి.కె అనిత, సూరారం నందు వి.పి.సి.పి సభ్యులు ఆకుల అంజయ్య, ఆశా వర్కర్లు, మల్లమ్మ, ఉషారాణి, బంధారపు అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి అభిషేకం మరియు అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): దేవరకొండ మండలం గిరిజ నగర్ తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు నేనావత్ నాగార్జున నాయక్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి అభిషేకం లో పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కే దావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో అష్టైశ్వర్యాలతో ఆనందం మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నీల రవికుమార్,హరి నాయక్, జయప్రకాష్, కిషన్, రాజు నాయక్,మోతిరాం నాయక్,ఉమయ్య, జైపాల్ నాయక్,సీతా, ఆంజనేయ, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## పగిడిమర్రి రఘు గారిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంనికి చెందిన సీనియర్ నాయకులు పగిడిమర్రి రఘు తల్లి ఇటివలే మరణించారు. వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ దేవరకొండ



నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాబా పాల్గొన్నారు.

## చట్టబద్ధత గల రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): నేరేడు గోమ్ము మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందించారు అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగసామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్



చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పుడు పార్టీపరమైనటువంటి రిజర్వేషన్ కల్పిస్తామని అనడం సమంజసం కాదు అన్నారు తప్పకుండా రాజకీయ రంగాల్లో చట్టబద్ధత రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు జరపాలని లేనియెడల బీసీలను మరోసారి మోసం చేసినట్లే అవుతుందన.అఖిలపక్ష పార్టీలతో ఢిల్లీలో కేంద్రాన్ని కలిసి నైన్త్ షెడ్యూల్లో చేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరార ఈ కార్యక్రమంలో మెరుగు పెద్దయ్య, కుంభం బాలచందర్ గౌడ్, రెడ్డి యాదయ్య, రెడ్డి కోటేశ్వరరావు, కోనేటి రాము, పల్సా శ్రీనివాస్ గౌడ్, కాసాని ఇదయ్య గౌడ్, లింగం, పులి మైసయ్య, కొత్తపల్లి పర్వతాలు, కొత్తపల్లి చిన్నయ్య, పిట్టల ముత్యాలు, గుద్దేటి నరసింహ, చింతకుంట్ల లింగయ్య, నంద్యాల రవి, తదితరులు పాల్గొన్నారు

## మహమ్మద్ షమీని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంనికి చెందిన మహమ్మద్ షమీ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాధపడుతూ తమ నివాసం విశ్రాంతి తీసుకుంటున్న వారిని బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పరామర్శించారు









# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలచే రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తాం...

**పైలెట్ పద్ధతిలో ముందుగా నల్గొండ జిల్లాలో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.**

**తక్షణమే స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆదేశించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

నల్లగొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు.ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు.మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్ పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని ,ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని, బస్సులను వారే నిర్వహించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కేటాయింపు ,బడి పిల్లల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత అప్పగించామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారి నిలబడినమే కాకుండా, కుటుంబాలను పోషించుకుంటూ ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు.మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు




పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆత్మగౌరానికి తగ్గట్టుగా మహిళా సంఘాల కే కాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రివర్గం చీరల డిజైన్ కు ఏడాది పాటు ఆలోచించి మంచి నాణ్యమైన చీరలను మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి చీరలకు గాను, ప్రస్తుతం 65 లక్షలు రావడం జరిగిందని ,మరో 35 లక్షలు రాగానే పట్టణాలలోని మహిళలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ జిజిహెచ్ ,మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చేశామని, జిజిహెచ్ లో ప్రతినెల 800 డెలివరీలతో పాటు, అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 నుంచి 10 లక్షల పెంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, తాను సొంత నిధులతో ఏఎంఆర్పి కాలువలను బాగు చేయించానని, మహిళలు పిల్లల్ని బాగా చదివించుకోవాలని, వారు కుట్టుమిషన్ ల ద్వారా శిక్షణ పొందేందుకు, ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం న్యాక్ ద్వారా భవనాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తయితాయని, మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.వచ్చే 3 సంవత్సరాల్లో నల్గొండ నియోజక వర్గంలో పదివేల ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా 29 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లపై ఖర్చు చేయడం జరుగుతున్నదని, 400 కోట్లతో నల్గొండ జిల్లాలో డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట చేస్తున్నదని, ఇందులో బాగానే మంచి నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలు ,ఉచిత బస్సు, బస్సు నిర్వహణ వంటి సౌకర్యాలు కలగజేసామని ,వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాల తో పాటు, సామాజిక అంశాలను కూడా చర్చించాలని, ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా సహాయం చేసి మహిళలు బాగుపడేందుకుసహకారం అందిస్తామని, మహిళలను కోటీశ్వరు లుగా చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందని,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ తో పాటు, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 20 లక్షల రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్ట్ సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

**అరెస్ట్ చేసిన మావోయిస్టులను కోర్టులో హాజరు పర్చాలి**

**ఆపరేషన్ కాగారును ఆపాలి**

**సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నిరసన**

నల్లగొండ, నవంబర్ 22 (వార్తా వేదిక సూర్య): సిపిఐ(మావోయిస్టు) పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎన్కౌంటర్ల పేరిట చంపడాన్ని, ఆపరేషన్ కగార్ పేరిట సిపిఐ(మావోయిస్టు) నాయకులు, కార్యకర్తలను, ఆదివాసులతో సహా లక్ష్యంగా చేసుకొని, చంపడాన్ని నిరసిస్తూ, అరెస్ట్ చేసిన మావోయిస్టులను ఏలాంటి ప్రాణ హాని తలపెట్టకుండా కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నల్ల క్లాత్ తో నిరసన తెలిపారు. ఈ నిరసనకు సాంఘిబావంగా ప్రజా ఫ్ర%శీ%ట్, తెలంగాణ జన సమితి,కేవీపీఎస్, తెలంగాణ విద్య వంతుల వేదిక, సీఐ టీ యూ, ఐ ఎఫ్ టీ యూ, పివైయల్, డివై ఎఫ్ ఐ, ఏ ఐకె ఎం ఎస్, పీడీ ఎస్ యూ తదితర సంఘాలు సంఘీభావం ప్రకటించి పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ..

దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఆఫరేషన్ కాగార్ పేరుతో 2025 నవంబర్ 18న సిపిఐ(మావోయిస్టు) నాయకుడు మడావి హిడ్మాతో సహా ఆరుగురిని ఎన్కౌంటర్ పేరిట ఆంధ్ర ప్రదేశ్ లోని మారేడుమిల్లి ప్రాంతంలో పట్టుకొని చంపేశారని అన్నారు. ఈ ఘటనపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నవంబర్ 19న మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఏడుగురిని రంపచోడవరం ప్రాంతంలో చంపివేశారని. ఈ ఎన్కౌంటర్ లన్నీ బూటకమని పౌర హక్కులు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు ప్రకటించాయని అన్నారు. ఈ ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని అన్నారు. ఎన్కౌంటర్లను ఆపి ఆపరేషన్




కగారును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున సాగుతున్న ఈ ఎన్కౌంటర్లలో తెలుగుదేశం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వైఖరిని ఖండించాలని అన్నారు. సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన అనేక మందిని ఆంధ్రప్రదేశ్లో అరెస్టు చేశారని వారికి ప్రాణహాని ఉన్నందున వెంటనే కోర్టుకు సరెండర్ చేయాలని, వీరిలో మావోయిస్టు పార్టీ నాయకుడు తిప్పని తిరుపతి / దేవ్జీ కూడా ఉన్నట్లుగా తెలుస్తోందని, అరెస్టు చేసిన వారందరినీ ఆలస్యం చేయకుండా కోర్టుకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాల్లోని ఖనిజ వనరులను దేశ,విదేశీ కార్పొరేట్లకు స్వాధీనం చేసే ప్రభుత్వ విధానం అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యలో భాగంగానే ఆపరేషన్ కగార్ ఉందని తెలిపారు. ఈ వనరులను కొల్లగొట్టడానికి ప్రభుత్వం అనేక ఒప్పందాలు కార్పొరేట్లతో చేసుకుందని. ఆ విధమైన ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలనీ, ఆదివాసులను తమ నివాసాల నుండి బలవంతంగా నిర్వాసితులను చేయొద్దని డిమాండ్ చేశారు. ఆదివాసుల హక్కులకు సంబంధించిన అటవీ హక్కుల చట్టం, పీసా నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బూటకపు ఎన్ కౌంటర్స్‌పై ప్రజలు, ప్రజా స్వామిక వాదులు నిరసన తెలపాలని అన్నారు. అడవులు ధ్వంసం అయితే మానవ మనుగడ ప్రశ్నర్థాకంగా మారుతుందని తెలిపారు.

సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,టీ.వి.వి జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నర్సింహా, బొమ్మిడి నగేష్, సీఐ టీ యూ జిల్లా నాయకులు యం. డి సలీమ్, అవుట రవీందర్, అఖిల భారత రైతు-కూలీ సంఘం పి వై. యల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి, డి వై యఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు ఆర్. విజయ్ కుమార్, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకులు కల్లూరు అయోధ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, రావుల వీరేష్, సిహెచ్ యాదగిరి రెడ్డి, ఆదివాసీ హక్కుల పోరాట వేదిక రుద్రాక్షి దుర్గయ్య, ఈసం యాదగిరి, యాడవెల్లి నర్సింహా, అడ్వాకెట్ నజీరద్దీన్,బొల్లె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్రం

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత**

**నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

నాంపల్లి, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య): నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కార్మికుల శ్రమణి దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పిలుపునిచ్చారు.

శనివారం నాంపల్లి మండల కేంద్రంలో లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండా బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, నాలుగు లేబర్ కోడ్స్‌కు అమలు కు జారీ చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం




ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.

బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడు దారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయ కుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యలపై చర్చించడానికి నవంబర్ 29, 30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, సిఐటియు మండల నాయకులు గాదేపాక మరియమ్మ, సులోచన, ఈరమ్మ, పద్మ, ఎల్లయ్య, నాగార్జున, వెంకటయ్య, ఎల్లేష్, శ్రావణ్, రామస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ నోటిఫికేషన్ ఉప సంహరించుకోవాలి



**మోత్కూరు, నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటీయూ) మండల అధ్యక్షులు కొంపల్లి గంగయ్య శనివారం నాడు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగులేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు,వారి లాభాలకోసమే తప్ప, కార్మికులకు నష్టదాయకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల నిబంధనలు, సంక్షేమాన్ని తొంగలోతొక్కి పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. .ఆత్మ నిర్భర్ పేరుతో మోదీ సర్కార్ బరితెగించి ఈ చర్యలకు పూనుకుందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 2025 జులై 9 న దేశవ్యాప్త సమ్మె వరకు 5ఏళ్ల పాటు సమ్మెలు, పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. లేబర్ కోడ్ ల అమలు నిర్ణయంతో యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఈ క్లిష్ట పరిస్థితిలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా సమరశీల పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామి భక్తుల సన్నిధానం అభివృద్ధికి విరాళాలు ప్రకటించిన జైపాల్ రెడ్డి, విజయ్ భాస్కర్లు

**మొయినాబాద్,నవంబర్ 22(వార్తా వేదిక సూర్య):** అయ్యప్ప భక్తుల సన్నిధానం అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలు ప్రకటించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణంలో అయ్యప్ప భక్తులు ఏర్పాటు చేసుకున్న సన్నిధానం అభివృద్ధికి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు యాలాల జైపాల్రెడ్డి, యాలాల విజయభాస్కర్రెడ్డి కలిసి సన్నిధానం అభివృద్ధికి రూ.51 వేలు విరాళం అందించారు.అయ్యప్ప భక్తులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి



మరుగు దొడ్డు లేకపోవడంతో భూభాగ్యామికి వెళ్లడంతో కొన్ని ఇబ్బందులు పడుతుండగా దాతలు ఇచ్చిన విరాళంతో మరుగు దొడ్డు నిర్మించుకోవడానికి అయ్యప్ప భక్తులు ప్రణాళికలు తయారు చేసుకున్నారు.అయ్యప్ప భక్తులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని విరాళం ఇవ్వడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, వారికి అయ్యప్ప స్వామి కృప ఎల్లవేళలు ఉండాలని అయ్యప్ప భక్తులు స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవుసుల భాస్కరాచారి, రవీందర్రెడ్డి, నిర్దుల మహేందర్రెడ్డి, కే నర్సింగ్రావు, శంకర్మల్లేష్, ఎండీ మైబూబ్, రామగల్ల ప్రవీణ్కుమార్, జి మధుకర్రెడ్డి, ఎన్ నర్సింగ్రావు.గాండ్ల సంతోష్కుమార్, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు


### దేవరకొండలో ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ మార్గంలో

# మట్టి రోడ్ నిర్మాణానికి భూమిపూజ

**పది లక్షల రూపాయల వ్యయంతో మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి శ్రీకారం**

**ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా ప్రారంభం**

**దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ గెస్ట్ హౌస్ నుండి మేకలబండ వరకు మూడు కిలోమీటర్ల పొడవుతో నూతన మట్టి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ భూమిపూజ చేసి పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.10 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలి అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని. మేకలబండ ప్రాంతలో ఉన్న రైతులకు ఎన్నో రోజుల నుంచి ఉన్న రోడ్ సమస్యను గుర్తించి ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాం అని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రైతులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో పాటు, ప్రయాణం మరింత సులభతరమవుతుందని తెలిపారు.

భవిష్యత్తులో ఈ మట్టిరోడ్డును సీసీ రోడ్డుగా మెరుగుపరిచే దిశగా కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, శ్రీశైలం దేవస్థాన బోర్డు సభ్యులు చిలువేరు కాశీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, గాజుల ఆంజనేయులు, వనం జగదీష్, పద్మశాలి సంఘ సభ్యులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# గొప్ప మనసు చాటుకున్న పోలీసులు

**నల్లగొండ,నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రత్యేక పోలీస్ 12 వ బెటాలియన్‌కు 13 సంవత్సరాల కాలంగా కాంట్రాక్ట్ దోబీ గా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన యస్. చంద్రయ్య కుటుంబానికి బెటాలియన్ సిబ్బంది అందరూ కలిసి రూ. 1,95,450 సహాయాన్ని అందించారు. ఈ మొత్తం సహాయాన్ని కమాండెంట్ కె. వీరయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, చంద్రయ్య గత



12 సంవత్సరాలుగా అందరితో కలిసిపోయి, బెటాలియన్ కు మంచి సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. కమాండెంట్ కె. వీరయ్య మాట్లాడుతూ, "మా బెటాలియన్‌లోని సిబ్బంది ఎవరికి ఏ ఆపద వచ్చినా ఒక కుటుంబంలా అందరూ కలిసి సహాయం చేయడం నాకు చాలా గర్వంగా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనం అంతా ఒక్కటిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తాయి" అని అన్నారు.

చంద్రయ్య భార్య మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సమయంలో అందరూ నిలబడి సహాయం చేసినందుకు ఈ బెటాలియన్ కు మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సి. హెచ్. ఆంజనేయ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఆర్ ఐ లు మరియు అర్ ఎస్ ఐ లు బెటాలియన్ సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.







# అయ్యప్ప స్వామి అనుగ్రహంతో పబ్బు రాజు గౌడ్ దంపతులు ఉన్నత పదవులు అధిరోహించాలి

**చౌటుప్పల్, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్ - అరుణ, దంపతుల పెళ్లి రోజు సందర్భంగా శ్రీ సీత రామాచంద్రస్వామి దేవాలయం చైర్మన్ శ్రీ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, పాలకవర్గం కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం,వర్కల వెన్నల-రవి గౌడ్ తూర్పటి నర్సింహా లు అన్నప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్-అరుణ పుణ్య దంపతుల పేరు మీద అన్న ప్రసాద వితరణ అయ్యప్ప మాలాధారణ వేసుకున్న భక్తులకు చేయడం మాకు సంతోషం పబ్బు రాజు గౌడ్-అరుణ మరియు ప్రభుత్వ పరంగా ఉన్నత పదవులు అధిరోహించాలి అని అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలి అయ్యాప్ప స్వామి వారిని కోరుకున్నారు అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు అయ్యప్ప మాల దారణ ఉన్నప్పుడు ఎంత నిష్టగా ఉంటారో మాల విసర్జన చేసిన తర్వాత కూడా చెడు వ్యసనాలకు వదిలేయాలి మంచి మార్గంలో నడుస్తూ నిత్యం అయ్యప్ప నామస్మరణ చేసుకుంటూ ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ మొగుదాలరమేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ రాచకొండ భార్గవ్ ఉడుగు శ్రీనువాస్ గౌడ్ బోడిగె బాలకృష్ణగౌడ్ కంచరకుంట్ల రాంరెడ్డి సుర్వి మహేష్ గౌడ్ గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు గౌడ్ కుంటల శశికాంత్ పాశం కృష్ణ బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, పెంబర్ల గణేష్, పస్తం గంగారాములు చెరుకు లింగస్వామి బుర్ర శివ గౌడ్ ముదిగొండ మహేష్ దేప శ్యామ్ సుందర్ తొర్పునూరి లింగస్వామి పబ్బత్ వెంకటేష్ బక్క సాయి తదితరులు పాల్గన్నారు.

# కులంతర వివాహం పేరుతో సంఘ బహిష్కరణ చట్ట విరుద్ధం

**లాయర్స్ పోరం రాష్ట్ర అధ్యక్షుడు**

**హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

**చౌటుప్పల్, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల సమావేశం చౌటుప్పల్‌లో నక్క శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరేష్ స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ సమాజంలో కులాంతర వివాహం చేసుకున్న వారిని సంఘ బహిష్కరణ చేయడం చట్ట విరుద్ధం ఇలాంటి బాధితులకు పోలీసులు రక్షణ కల్పించాలని




సూచించారు అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండలంలో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది కాబట్టి వెంటనే రోడ్లను పునరుద్ధరించాలని తెలియజేశారు నక్క శ్రీను మాట్లాడుతూ మా తంగడపల్లి గ్రామంలోని మత్స్యకారుల సొసైటీలో నెంబర్ గా ఉన్న నన్ను కుల సంఘం నుంచి మరియు సొసైటీ నుంచి బహిష్కరిస్తున్నామని అందుకు కారణం కులంతర వివాహమే అని దూషిస్తున్న మా సొసైటీ ప్రెసిడెంట్ పైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను కోరినప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు వీలైనంత త్వరగా మా తంగడిపల్లి మత్స్యకారుల సొసైటీ అధ్యక్షుడు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు కొల్ల మహేష్ ముదిరాజ్, పల్లె వెంకట్ రెడ్డి, నక్క వెంకటేష్, మైల పుల్లయ్య, రసమల్ల శ్రీనివాస్, చామల చింటూ అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో ఘనంగా పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

**ప్రత్యేక అతిథిగా హాజరైన**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):**

దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పద్మ శాలి సంఘం ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు.

కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రముఖ గాంధేయవాది, తెలంగాణ స్వాప్నికుడు స్వర్గీయ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల శ్రీశైలం దేవస్థాన బోర్డు మెంబర్‌గా నియమితులైన చిలువేరు కాశీనాథ్ ని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ

దేవరకొండ పట్టణంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి సమాజం ఐక్యంగా ఉండాలని. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి సహజసిద్ధమని ఆయన పేర్కొన్నారు.

మార్కండేయ దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మాణం, ఆలయ అభివృద్ధి వంటి పనులను గతంలో తానే స్వయంగా ముందుండి





చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, పాతరామలయం అభివృద్ధికి ప్రహరీగోడ, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం, భవిష్యత్తులో కూడా పద్మశాలీల అభ్యర్థనలకు అనుగుణంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పద్మశాలి సంఘం తరుపున భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

అర్హత కలిగిన నిరుపేద పద్మశాలి కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న పద్మశాలి వృద్ధులకు పింఛన్లు అందించడం తమ ప్రజా ప్రభుత్వ బాధ్యత అని హామీ ఇచ్చారు. పట్టణంలో అన్ని సౌకర్యాలతో కూడిన పద్మశాలి కులానికి చెందిన భవన నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తామని, ప్రజల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి పద్మశాలి సంఘం అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు.

కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, జాతీయ మహిళా అధ్యక్షులు వనం దుష్యంతల, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్, ఇడెం రవి, చేరిపల్లి బాలరాజు, గుర్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలి

**నల్లగొండ,నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):**

కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ రద్దు చేయాలని నల్ల జెండాలతో బేవరేజస్ కార్పొరేషన్ గోదాం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020) నవంబర్ 21, 2025 నుండి అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని అన్నారు. కార్మిక నిబంధనలను సంక్షేమాన్ని తుంగలో తొక్కి, పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని ఆరోపించారు. ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితెగించి ఈ చర్యను తీసుకున్నది. 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2020 సం. నుండి




2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె వరకు 5 సం?ల పాటు సమ్మెలు, ఉద్యమాల్లో కోట్లాది కార్మికుల నిరసనలను పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. నవంబర్ 13న ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాలని కోరారు ఈ స్థితిలో 21-11-2025 లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడం యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని యావత్ కార్మికులు సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు కోరుతున్నది. కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పట్టణ నాయకులు గంజి రాజేష్, ఆవుల అనురాధ, బేవరేజస్ హమాలి యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు వెంబడి వెంకన్న, వనపర్తి సోములు,ఉపాధ్యక్షులు నల్లబోతు మధు సూదన్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు, సంస్కృతి, కళలలు, సాహిత్యం ,పెయింటింగ్ రంగాలలో రాణించాలి

**నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్లగొండ,నవంబర్ 22 (వార్త వేదిక సూర్య):** యువత చదువులోనే కాకుండా, సంస్కృతి ,కళలలు, సాహిత్యం ,పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో2025- 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ.. నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీ







భవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతిక కావాలని,యువత చదువులోనే కాకుండా సంస్కృతి ,కళలలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్ ,నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్ , కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు,తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
www.vaarthavedhikasurya.com
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ప్రభాస్ అభిమానులకు ఇక పండగే



**23న రాజసాబ్ నుంచి పాట విడుదల**


యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

## నాస్తిక వాదనలు అర్థం లేనివి

### రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి



దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.




## కొత్త తరానికి కొత్త కథ.. ప్రేమంటే..



ప్రమోషన్ మొదలైన నాటినుంచి 'ప్రేమంటే' సినిమాపై ఆడియన్స్‌లో ఓ పాజిటీవ్ వైబ్ క్రియేటైంది. దానికి తోడు లియోన్ జేమ్స్ పాటలు కూడా జనబాహుళ్యంగా బాగా వినిపిస్తున్నాయి. ఖర్చును వెనుకాడని నిర్మాతలు పుస్కూర్ రామ్మోహన్‌రావు, జాన్వీ నారంగ్ ఈ చిత్రానికి నిర్మించడం.. యువతరానికి ఆకట్టుకునే ప్రియదర్శి, ఆనంది ఇందులో జంటగా నటించడం సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి పెరగడానికి కారణాలని చెప్పొచ్చు. ఎట్టకేలకు శుక్రవారం 'ప్రేమంటే' విడుదలైంది. అభిప్రాయాలు కలవక పెళ్లికి దూరంగా ఉంటున్న అమ్మాయి రమ్య(ఆనంది). సమస్యల కారణంగా పెళ్లి వద్దనుకుంటున్న అబ్బాయి మదన్మోహన్ అలియాస్ మది(ప్రియదర్శి). వీరిద్దరూ అనుకోకుండా ఓ పెళ్లిలో కలుస్తారు. వారి కలయిక ప్రేమగా, ఆ తర్వాత పెళ్లిగా పరిఢమిల్లుతుంది. తొలి నెల వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతుంది. కానీ తర్వాత నుంచి కష్టాలు మొదలవుతాయి. బాధ్యతలు రమ్యను ఆఫీస్‌కు నడిపిస్తాయి. సమస్యలు మదిని వ్యాపారం వైపుకు తరలిస్తాయి. అసలు సమస్య ఇక్కడే వచ్చిపడుతుంది. సీసీ కెమెరాలు, లాక్స్ సంబంధించిన బిజినెస్ మదిది. దీనికి సంబంధించిన వర్కంతా నైటే ఎక్కువ ఉంటుంది. దాంతో రమ్య ఆఫీస్ నుంచి ఇంటికి రావడం.. అదే టైమ్‌కి మది తన ఆఫీస్ వెళ్లిపోవడం.. ఈ కారణంగా వారి వైవాహిక జీవితం అసంతృప్తిగా తయారవుతుంది. ఇదిలావుంటే.. ఇంట్లో ఉన్న కొద్ది సమయంలో మది కదలికలు రమ్యకు అనుమానం కలిగిస్తాయి. తాను ఎవరితోనే రిలేషన్‌లో ఉన్నాడనే సందేహం రమ్యకు మొదలవుతుంది. అందుకు తగ్గట్టు సాక్ష్యాలు కూడా కనిపిస్తుంటాయి. దాంతో మదిని నిలదీస్తుంది రమ్య. ఇద్దరి మధ్య జరిగే గొడవలో అనుకోకుండా తన బిజినెస్‌కి సంబంధించిన రహస్యాన్ని బయటపెడతాడు మది. దాంతో రమ్య షాక్. అసలు మది చేస్తున్న బిజినెస్ ఏంటి? రమ్య ఎందుకు షాకయ్యింది? ఆ తర్వాత వీరిద్దరి వైవాహిక జీవితం ఎలాంటి మలుపు తీసుకుంది? అసలు చివరికి ఏం జరిగింది? అనేది అసలు కథ.

ఈ సినిమా ఓ విధంగా హీరోయిన్ కథ. ఈ కథకు ప్రధానమైన సోల్ హీరోయిన్ పాత్రే. చెడ్డవాడైన భర్తతో కలిసి చెడ్డపనులు చేసే భార్యల కథలు విన్నాం. సకలగుణసంపన్నుడైన భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. సుగుణవతిగా ఇంటిని చక్కబెట్టే భార్యల కథల్ని కూడా చూశాం. ఇందులో హీరోయిన్ కూడా ఓ విధంగా అలాంటి భార్యే. కాకపోతే ఇదోరకం. సాధారణంగా సమస్యల కారణంగా భర్త దొంగగా మారితే.. ఏ భార్యలైనా అతన్ని మార్చుకోడానికి ప్రయత్నిస్తారు. కానీ భార్య అలా కాదు. భర్త దొంగని తెలిసి.. భర్త సమస్యలను అర్థం చేసుకొని.. భర్తకు సాయంగా తాను కూడా దొంగలా మారుతుంది. ఓ విధంగా ఈ పాయింట్ నిజంగా కొత్తదే అనాలి. ఇందులో హీరోయిన్ వీక్నెస్ భర్తను అమితంగా ప్రేమించడమే. భర్త బలహీనతను కూడా ఇష్టపడటమే. నిజానికి అతడు చెడ్డవాడేం కాదు. తాను దొంగతనాలు కూడా యతికల్‌గా చేస్తాడు. అందుకే.. తాను కూడా భర్తతో కలిసి దొంగగా మారుతుంది. ఈ పాత్రలో ఆనంది నిజంగా అదరగొట్టిందనే చెప్పాలి. ఇందులో ఆనంది పోషించిన రమ్య పాత్ర జనాలకు పడితే.. సినిమా హిట్. పట్టకపోతే సినిమా ఫట్. ఈ విషయం దర్శకుడు నవనీత్ శ్రీరామ్ కొంతమేర సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. ఓ వైపు గమ్మత్తైన ఈ కథను వినోదంగా ప్రజెంట్ చేస్తూనే.. మరోవైపు ఆ జంట మధ్య ఉండే పరస్పర ప్రేమానురాగాలను తెరపై చక్కగా ప్రజెంట్ చేశాడు దరశకుడు నవనీత్ శ్రీరామ్. ఆనంది, ప్రియదర్శి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ సినిమా బావున్నాయి. సుమ, వెన్నెల కిశోర్ తమ పాత్రలను ఎప్పటిలాగే రక్తికట్టించారు. మిగతా నటీనటలంతా పరిధిమేర ఆకట్టుకున్నారు.సాంకేతికంగాదర్శకుడు రాసుకున్న కథ కొత్త ఉంది. కథనం కూడా ఆకట్టుకునేలా ఉంది.

## భన్సాలీ ప్రొడక్షన్ నుంచి మరో లవ్ స్టోరీ



బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు జీ స్టూడియోస్, భన్సాలీ ప్రొడక్షన్స్ కలిసి ఒక భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి 'దో దీవానే షెహర్ మే' అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. ఇందులో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటించబోతున్నారు. లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంకి రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ, ప్రేరణ సింగ్, ఉమేష్ కుమార్ బన్సాల్, భరత్ కుమార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియోను పంచుకుంది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే మెట్రో లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.

## వారణాసిలో..రక్తం తాగే సీన్

### ఛిన్నమస్తాదేవి రూపంగా ఊహాగానాలు

దర్శక ధీరుడు రాజమౌళి ఒక సినిమా తెరకెక్కిస్తున్నాడంటే..వడుదలయ్యే వరకు కథపై చర్చిస్తూనే ఉంటారు. తాజాగా ఇప్పుడు వారణాసిపై ఎవరికి వారు తమ ఊహలను జోడించి కథలు అల్లుతున్నారు. జక్కన్న మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అందరిలా వీడియోని రిలీజ్ చేయకుండా సినిమా కథను తెలిపే ప్లేసెస్, షాట్స్ ను చూపించి వారణాసి టైటిల్ ను రిలీజ్ చేశారు.అందులో ఒక్క షాట్ ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ చేసింది. అదే ఒక దేవత షాట్.. ఆ దేవత చాలా భయంకరంగా కనిపిస్తుంది. నగ్నంగా ఉన్న ఆ దేవత ఒక చేతిలో కత్తి.. ఇంకో చేతిలో తన తలను పట్టుకొని.. సంభోగంలో ఉన్న స్త్రీపురుషల మీద కాళ్లు పెట్టి.. తన మెడ నుంచి మూడు రక్తధారల్లో.. రెండు కింద ఉన్న ఇద్దరు ఆడవారు చెరో వైపు తాగుతుండగా.. మూడో రక్తధార.. డైరెక్ట్ గా చేతిలో ఉన్న తల నోట్లోకి వెళ్తున్నట్లు కనిపించింది. దేవతలందరిలో చాలా పవర్ ఫుల్ దేవతగా కొలవబడే ఛిన్నమస్తా దేవినే ఆ షాట్ లో కనిపించే దేవత. ఛిన్నా అంటే ఖండించినా అని అర్థం.. మస్తా అంటే తల.. తన తలను తానే ఖండించుకోవడంతో ఆమెకు ఛిన్నమస్తా దేవి అనే పేరు వచ్చింది. ఇక అలా ఖండించడం వెనుక ఉన్న కథను చాలామంది చాలారకాలుగా చెప్పుకొస్తారు.



అందులో ఒకటి.. మందాకినీ నదిలో పార్వతి దేవి స్నానం ఆచరిస్తుండగా ఆ నీటిలో ఉన్న మాయనో ఏమో తెలియదు కానీ దేవికి కామ కోరిక రగులుతూ ఉంటుంది. సమయం కానీ సమయంలో ఇలాంటి కోరిక రావడంతో పార్వతి దేవి కోపోద్రికురాలు అవుతుంది. ఇంకోపక్క తనతో పాటు స్నానం ఆచరిస్తున్న చెలికత్తెలు అయిన డాకిని, వర్ణినిలకు తీవ్ర ఆకలి వేస్తుంటుంది. వారు దేవిని తమకు చాలా ఆకలి వేస్తుందని అడుగుతారు.ఇక అన్నపూర్ణాదేవి అయిన పార్వతి దేవి.. ఆకలి అన్నవారి ఆకలి తీర్చడానికి తనను తానే ఆహారంగా మార్చుకుంది. శరీరంలో రగులుతున్న కామాన్ని ఆపడానికి.. రతీ మన్మథుల శరీరాల మీద నిలబడి.. తన తలను తానే ఖండించుకొని.. డాకిని, వర్ణినిలకు రక్తాన్ని ఇచ్చి ఆకలి తీరుస్తోంది. మరో రక్తధార నేలమీద పడితే.. తన రక్తంతో సృష్టి నాశనం అవుతుందని.. తన నోటికే ఆ రక్తధారను అందిస్తుంది. పార్వతి దేవిని అలా చూస్తే ఎవరికైనా గగుర్పాటు పుడుతుంది అని చెప్పొచ్చు. పార్వతి దేవి ఈ రూపాన్ని రౌద్ర రూపంగా పూజిస్తారు. ఇక వారణాసికి ఛిన్నమస్తా దేవికి సంబంధం ఏంటి అంటే.. రణ కుంభ( పృథ్వీరాజ్ సుకుమారన్) ఈ సినిమాలో ఒక తంత్ర విద్యను అభ్యసిస్తాడు. అందులో భాగంగానే ఈ దేవతకు పూజ చేస్తాడు. ఇక ఆ శక్తితో మందాకినీ(ప్రియాంక చోప్రా)ను అంతమొందించే ప్రయత్నంలో రుద్ర( మహేష్ బాబు) ఆమెను కాపాడడానికి వస్తాడు..అని నెటిజన్స్ చెప్పుకుంటున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే సినిమా విడుదలయ్యేవరకు ఆగాల్సిందే.

## అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

### అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ

అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్ట్‌లతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌన్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**